# ఆశ్లేష

**ఊహశ్రీ**

"ఏమేవ్ - నిన్నే! ఓమారు ఇలా వస్తావా?" అని భార్యని పిలిచాడు బడిపంతులు శంకరం.

"ఏమండి? ఎందుకూ?" అని ప్రశ్నిస్తూనే వంట ఇంట్లోంచి దిగబడ్డది అతని ఇల్లాలు పార్వతమ్మ.

"అబ్బే! మరేం లేదు, ఓ రెండాకులు రాసిస్తావని– స్కూలుకు టయిమవుతున్నాది. కాస్త తొందరగా–" అన్నాడు శంకరం.

"మీకు తొందర లేకపోవడ మెప్పుడు?" అని భర్తని దెప్పింది తమలపాకులకి సున్నం రాస్తూ.

"ఈ కొత్త హెడ్మాస్టరు అర నిముషం ఆలస్యమయినా 'ఏం శంకరంగారు కొంచెం లేటయినట్టుంది' అని కొశ్చెను మార్కులా పెడతాడు మొహం." అని ఆ తప్పు తనది కాదన్నట్టు హెడ్మాస్టరుమీద పడేశాడు.

"దాని మాటకేంగాని, ఎప్పుడూ మీ బడి గొడవేనా, ఇంటిగొడ వేమేనా వుందా?"

"నిన్న గాక మొన్నేగా ఉప్పుతో ముప్పయివస్తువులు కొని పడేసింది! అప్పుడే ఏం కావలసివచ్చింది?"

"అబ్బే! ఆ విషయం కాదండి."

"మరే విషయం?"

"భారతి పెద్దమనిషై రెండేళ్లుదాటింది. ఆ వూసే అక్కర్లేనట్టుగా తిరుగుతారు మీరు. ఇంట్లో ఎదిగినపిల్ల పెళ్ళిగాకుండా వుంటే తల్లి కెలాగుంటుందో మీకేం తెలుసు?" అని తన బాధనీ బాధ్యతనీ వెళ్ళబోసింది.

"ఒకటోరకం మేనరికం వుండగా దాని పెళ్ళికింత బెంగెందుకే?"

"ఎంత మేనరికం అయినా ఎన్నాళ్ళిలా ఎదిగిన పిల్లని ఇంట్లో పెట్టుకూర్చుటాం?" అదిగో–ఇదిగో అంటే లాభంలేదు. నా మాట విని మీ బావకి ఓ వుత్తరంముక్క వ్రాయండి. ఈ జ్యేష్ఠమాసంలోనే పెళ్ళయేటట్టు ప్రయత్నించండి." అంది తమలపాకు లందిస్తూ.

"మాటంటే అనేశావు కాని డబ్బో? పెళ్ళిచేసి చూడు, ఇల్లు కట్టి చూడు అన్నారు. ఏదో కాలూ చెయ్యీ కూడదీసుకున్నాక చెయ్యొచ్చు లెద్దూ!" అని ఆర్థిక సమస్యని అడ్డుపెట్టాడు.

"అలాగంటే ఎలాగ? ఇంటి మీద వెయ్యో పదిహేను వందలో అప్పో సప్పో చేసయినా..."

"బాగుంది బాగుంది! ఒంటి మీద బంగారం అమ్మి ఇల్లు కట్టాం. ఇంటిమీద అప్పుచేసి పెళ్ళి చెయ్యడమా?"

"మరో అప్పుడుమాత్రం మరోలా ఎలా వస్తుంది? ఎప్పుడేనా అప్పుచెయ్యక తప్పదుగా?"

"అదీ నిజమేలే! అదృష్టమున్నా కలిసిరానిది ఈ అయ్యవారి నౌకరీ" అని తన వుద్యోగాన్ని నిందించుకున్నాడు.

"అమ్మాయికి పదహారో ఏడు వచ్చేసింది. ఇంకా పెళ్లి చెయ్యరటండీ? ఇప్పటికే సిగ్గు సిగ్గు. నాకు తొమ్మిదో ఏటనయింది. మా అక్కయ్యకైతే ఆరో ఏటనే పెళ్లి చేశారు. అలాంటిది ఎంత నాగరికతయినా పదహారేళ్ళకైనా పెళ్ళి చెయ్యొద్దా?" అని బుగ్గమీద వేలేసుకుంది.

"సరేలే, ఆ సొదంతా ఇప్పుడెందుకు? టయిమయిపోతున్నాది వెళ్ళొస్తా తలుపు వేసుకో" అని వెళ్ళిపోయేడు.

"ఉత్తరం మాట మరచిపోకండి" అని హెచ్చరించింది పార్వతమ్మ తలుపు వేస్తూ.

"ఆ—ఆ" అంటూనే స్కూలు మార్గం పట్టాడు శంకరం. ఇన్నాళ్ళు ఈ విషయమే జ్ఞాపకం లేదు శంకరానికి. కూతురు పెళ్లి సంగతి తల్చుకున్నప్పటినుంచీ ఏమీ పాలుపోలేదు. మేనరికం అంటే వుంది గాని కట్నానికి, పెళ్ళిఖర్చులకి డబ్బో? మేనల్లుడు బియ్యే చదువుతున్నాడు. ఎంత మేనరికం అయినా కనీసం కట్నం వెయ్యినూటపదహార్లేనా ఇవ్వకపోతే బాగుండదు, ఇహ తతిమా లాంఛనాలు జరపాలి, పెళ్ళి ఖర్చులు పెట్టుకోవాలి. వీటన్నిటికీ ఎలా లేదన్నా కనీసం రెండువేలన్నా వుంటే కాని పెళ్లయిందనిపించుకోవడం కష్టం. రెండువేలు కావాలని తల్చుకునేసరికి గుండెల్లో రాయిపడింది. అతనికి రోజూ బడికి వెళ్ళేటప్పుడుండే ఉత్సాహం ఇవాళ లేదు. అతని దృష్టంతా కూతురు పెళ్లివేపు మళ్లింది. దానిగురించే తర్జనభర్జన చేసుకుంటూ స్కూలుకు చేరుకున్నాడు.

* * *

"ఏమండీ! ఇవాళేనా వుత్తరం వచ్చిందా?" అంది పార్వతమ్మ ఆత్రుతగా భర్త ఇంటికి వచ్చీ రావడంతోనే.

"ఆ వచ్చింది" అన్నాడు నీరసంగా.

"ఏం వ్రాశారు? జేష్ఠమాసంలో చెయ్యడానికి ఒప్పుకున్నారా?"

"అమ్మాయి నక్షత్రం ఆశ్లేషట. ఆశ్లేష నక్షత్రానికి అత్తగారి గండముందిట. అంచేత మా చెల్లి భయపడుతున్నాదిట. మరో సంబంధం ఏదేనా ప్రయత్నం చేసుకోమన్నారు."

"ఇదేమిటండీ ఈ సోద్యం? మధ్యని మంత్రసాని గండం అన్నట్టుంది. తల్లి గండం పిల్లగండం వుంటుందిగాని అత్తగారి గండ మేమిటండి? చిత్రం!"

"చిత్రమో? విచిత్రమో? ఆ గోడనున్న పంచాంగం ఇలా పట్రా చూద్దాం" పార్వతమ్మ పంచాంగం పట్టుకొచ్చింది. పంచాంగంచూచి "ఆశ్లేష నక్షత్రానికి ప్రథమపాదం సౌఖ్యం, ద్వితీయపాదం ధనహాని, తృతీయపాదం మాతృగండం, చతుర్థపాదం పితృగండం" అని చదివాడు.

"మనమ్మాయిది ప్రథమపాదమని వాళ్లకు తెలుసే?"

భారతి మంచినీళ్లు తెచ్చి బావదగ్గర పెట్టింది......తలెత్తిచూసింది. →



ఆరోగ్యానికీ, సౌందర్యానికీ
కాసినో టాల్కుం పౌడరు
ఉపయోగించండి.
ఇది బిడ్డలకు చల్లదనము, హాయినిస్తుంది. మనోహరమైన పరిమళము గలది. చర్మ వ్యాధులను నివారిస్తుంది.




ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము విచ్చుటలో సాటి లేనిది. వినాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
S. T. వల్లానో & సన్సు, పురసవాక్కం & కిల్పాకం. బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పాస్టురోడ్డు, రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడు. నెల్లూరు-ఆర్యన్ ఫార్మసీ.

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# ఆశ్లేష

"ఏ పాదమే నా అత్తగారిపూసు ఎత్తిందే?"

"ఇదంతా మీ చెల్లెలిగారి చదరంగపు ఎత్తు. వంకలేనమ్మ ఝొంకపట్టుకు ఏడ్చిందని. ఏదో ఓ వంకపెట్టి మేనరికాన్ని త్రోసిపేసి ఏదేనా పెద్దసంబంధం చేసుకుని ఎక్కువ కట్నం గుంజాకుందామని దురాశపుట్టింది." అని నిష్ఠురాలాడింది.

"అన్నకూతుర్ని చేసుకోవాలని దానికి మాత్రం అభిమానం లేదుటే? భారతిని చిన్నప్పటినుండి అదేకదూ 'మాకోడలు, మాకోడ'లు అని పిలిచేది" అని చెల్లెల్ని వెనకేసుకొచ్చేడు.

"అ- మాటలకేమి లెండి? "మాటలు తేటలు మా యింట, మా పటి భోజనం మీయింట'అనే రకం మనిషి మీచెల్లి"

"అ-అదేం మాట. ఎవరో అనుమానం పెట్టేసి వుంటారు. ఈ విషయం శాస్త్రిగార్ని కనుక్కొని, దోషం లేదని మాచెల్లెకి చెప్తే అదే ఒప్పుకుంటుంది."

"అలా అయితే ఆ విషయం వెళ్ళి స్పష్టంగా తేల్చుకురండి. ఎందుకు మీకు నాకు ఈసణ్ణుగుణ్ణులను మానాలు"అని భర్తని ప్రయాణం చేసింది.

"వెడతాలే తీరుబాటు చూసుకుని"

"తీరుబాటు చూసుకుని కాదు తీరుబాటు చేసుకుని వెళ్లాలి. మీతో అదిగో అంటే ఆరు నెలలు. రేపే వెళ్ళిరండి. సంబంధాన్ని ఒప్పుకున్నారా సరేసరి; లేకపోతే వాలుగూ దులిపేసి మరీరండి.

"అవగానే తాత పెళ్ళంటె వకేమా? ముక్కులకి శెలవు పెట్టాలి. తిథివారం మంచిచెడ్డా చూచుకోవద్దూ? వెడతాలే మూడునాలుగురోజుల్లో." "రేపు విదియ గురువారం ప్రయాణానికి శేషయినరోజు. నామాటవిని వెళ్లిరండి. చెప్పినమాట కాస్త చెవినిపెట్టండి. పీకలమీదకు వచ్చిన తరువాత కూడా మీన మేషాలు లెక్కపెడితే ఎలాగు? అదేదో తేలేదాకా తోచడం లేదు" అని భర్తని తొందరపెట్టింది.

"సరేలే"అని ప్రయాణానికి ఒప్పుకున్నాడు శంకరంగారు.

* * *

ఈ వార్త విన్నదగ్గరనుండీ భారతి పైకి మామూలుగా తిరుగుతున్నదే కాని మనసులోమాత్రం టిక్కట్టులేని ప్రయాణికునిలా గాబరా పడుతున్నది. దానికి కారణం లేక పోలేదు. క్రిందటి పర్యాయం శలవులకు వరసింహం మేనమామ గారింటికి వచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టుండకుండా వీలుచిక్కినప్పుడల్లా ముక్కోచెక్కిలో నొక్కేవాడు. భారతి ఏకాంతంగా కనపడితే చాలు ఊరుకునేవాడు కాదు. ఏదో చిలిపిపని చేసేవాడు. ఓనాడు రాత్రి మేనమామ, భార్యా స్నేహితు లింటికి పెళ్ళికి వెళ్ళవలసి వచ్చింది. తెల్లవారుజామున రెండు గంటలకు లగ్నం. అంచేత పిల్లలందరూ పడుకున్నాక పక్కింటింటికి భారతికి పిల్లల్నప్పజెప్పి భార్యాభర్తా వెళ్ళారు. వాళ్లు ఎప్పుడు వెళ్లిపోతారా అని కనిపెట్టుకు చూస్తున్నాడు వరసింహం. కాని నిద్ర పోయినట్టు నటించేడు. తల్లిదండ్రులిలా వెళ్లిపోగానే భారతి తలుపు వేసుకుని పడుకుంది. వాళ్లు వెళ్లి ఇంకా రెండు నిముషాలయిందో లేదో, వరసింహం లేచి భారతి

ఆ వేళ ఆస్పత్రిలో సర్జను గారికి చాలా ఆపరేషను కేసులు వచ్చాయి. ఆపరేషను లన్నీ అయిన తర్వాత ఆపరేషన్లు చేయించుకున్న మనుష్యుల్లో ఇద్దరు ఇలా మాట్లాడుకున్నారు:

"ఏం బాబూ ఎలా ఉంది?"

"ఎలా ఉండట మేమిటి? మళ్లీ లేచి తిరుగుతానని నమ్మకం లేదు."

"ఈ డాక్టరెవడో గాని మహా మతిమరుపు మనిషి. ఇవ్వాళ ఒకడికి ఆపరేషన్ చేసి కత్తెరలోపల పెట్టి కుట్టేశాడు. ఇంకోడికి కళ్ళజోడు, మరొకడికి చాకు లోపల పెట్టి కుట్టేశాడు. మళ్లీ కోసి అవన్నీ బైటికి తియ్యాల్సి వచ్చింది."

ఇంతలో హడావిడిగా సర్జనుగారక్కడికొచ్చి "నా గొడుగు ఉండాలి. ఎక్కడ పెట్టానో ఎవరికన్నా తెలుసా?" అని అడిగారు.

మంచందగ్గర కెళ్లి "భారతీ భారతీ" అని తట్టిలేపాడు. భారతి త్రుళ్ళిపడి లేచి చూసి "ఏం బావా? ఏం?" అని ఆత్రుతగా భయంతో సిగ్గుబరువుతో అడిగింది. లేచి నిలబడి పైట సర్దుకుంది.

నరసింహం ఓ నవ్వు నవ్వి మంచంమీద కూర్చుంటూ "అబ్బే ఏం లేదు కొంచం మంచినీళ్లు ఇస్తావని" అన్నాడు. భారతి బరువుగా నడుస్తూవెళ్లి వంట ఇంట్లోనించి మంచినీళ్ళు తెచ్చి బావదగ్గర పెట్టింది. నీళ్ళగ్లాసు నేలమీద పెడుతున్న సమయంలో వేలితో ఆమె బుగ్గ తాటించాడు. భారతి తలెత్తిచూసింది. సున్నితంగా ఆమె గడ్డాన్ని పట్టుకుని ముఖంలోకి చూశాడు నరసింహం.

"ఏమిటి బావా అది? ఉండు" అంది సిగ్గుతో. దూరంగా తొలగి నిలబడింది భారతి.

నరసింహం లేచి ఆమెదగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. మెల్లిగా, మృదువుగా అన్నాడు. "ఏం? సిగ్గెందుకు? నేను పరాయివాడినా?"

భారతి ధైర్యం చిక్కబట్టుకుని మృదువుగానే జవాబిచ్చింది. "పరాయివాడివి కాకపోయినా—పెళ్లి కాలేదుగా" అంది.

"మన సంబంధం అందరూ అనుకుంటున్నదేగా? ఇవాళ కాకపోతే రేపైనా అవుతుంది" అని ఆమె చెంప నిమిరాడు.

ఆ స్పర్శకు ఆమె ఒళ్ళు పరవశమయింది. అయినా ఈ ఏకాంతం తప్పేమోనని బాధపడసాగింది. ఆమె అలా బావ ముఖం చూస్తూ కొంతసేపుండిపోయింది. తరవాత అడుగులో అడుగు లేసుకుంటూ దూరంగా వెళ్ళి నిలబడింది.

"ఏం భారతీ! నేనంటే నీకిష్టంలేదా?" అన్నాడు నరసింహం.

భారతికి ఏం సమాధానం చెప్పాలో తోచలేదు.

"నిజం చెప్పు భారతీ" అన్నాడు బ్రతిమాలుతున్నట్లు నరసింహం. "నేనంటే నీ కిష్టమేకదూ?"

సిగ్గుబరువుతో ఆమె తలెత్తి చూసింది. ఇష్టమేనన్నట్లు మెల్లిగా తలూపింది.

"అయితే ఇంకేం!" అంటూ నరసింహం ఆమెను సమీపించాడు. మెల్లిగా ఆమె చెయ్యిపట్టుకుని మంచంపైన కూర్చోపెట్టాడు.

"కాని మన పెళ్లికి మీవాళ్లు ఒప్పుకుంటారా?" అంది భారతి సన్నగా.

"ఎన్ని అవాంతరాలు వచ్చినా నిన్ను తప్ప మరొకర్ని పెళ్ళాడను."

"నమ్మకమేమిటి?" అని మరో అడ్డు ప్రశ్న వేసింది అప్రయత్నంగానే.

"నిశ్చయంగా చెపుతున్నాను భారతీ! నిన్ను మనసారా ప్రేమించాను. దైవసాక్షిగా నిన్నుతప్ప మరొకర్ని పెళ్ళాడను" అని చేతిలో చెయ్యివేసి ప్రమాణం చేశాడు నరసింహం.

ఈ మాటలు వినగానే భారతికి సిగ్గు ఎక్కడికిపోయిందో తెలియదు. చనువుగా చాలసేపు అతనితో మాట్లాడింది. ఇద్దరూ నిద్ర మరిచిపోయి ప్రీతి ప్రసంగాలలో మునిగిపోయారు. ప్రసంగ విషయాలు అక్షయంగా పుట్టుకువచ్చాయి. ఆ రాత్రిఅంతా ఇద్దరూ పరస్పర సన్నిధానంలో ప్రపంచాన్నే మరిచిపోయి స్వర్గంలో విహరించారు.

ఈ సంఘటనే ఆమె నిప్పుడు వేధించి బాధించుతున్నది. ఆనాటి స్వర్గమే ఆమె నిప్పుడు సందేహ నరకంలో పడేసింది. అయినా బావచేసిన ప్రమాణాలు జ్ఞాపకం వచ్చి, బావ పట్టుబట్టి ఎలాగైనా తనను పెళ్లిచేసుకుంటాడు అని తనకు తానే ధైర్యం చెప్పుకుంది.

*   *   *

"ఏమండీ ఏమయింది? ఒప్పుకున్నారా?" అంది ఆత్రుతగా పార్వతమ్మ ఊరు వెళ్ళివచ్చిన భర్త ఇంకా రెండు కాళ్లు గడపలో పెట్టకముందే.

"అంత అదృష్టానికి మనం నోచుకోలేదు" అన్నాడు వెఱ్ఱివాడిలా మొహం పెట్టి.

"ఆ - నక్షత్ర దోషంలేదని చెప్పినా ఒప్పుకోలేదా?"

"చెప్పవలసినవన్నీ చెప్పాను. 'ఆ నక్షత్రానికి దోషమని తెలిసికూడా ఎలా చేసుకోమంటావన్నయ్యా? ఈ విషయంలో మాత్రం మొహమాట పెట్టవద్దు' అంది."

"కుర్రా డేమన్నాడు?"

"వాడుమాత్రం ఏమంటాడే? బుద్ధిమంతుడు. 'వాళ్ళంతా ఇష్టపడనప్పుడు నేను మాత్రం ఏం చేస్తాను మామయ్యా?' అన్నాడు."

"అయితే మేనరికం ఆశ మరి లేదన్నమాటకి చూశారా మీవాళ్ళు దగా చేశారు?"

"వాళ్ల తప్పేముందే? అమ్మాయి నక్షత్రం ఆశ్లేష కాకపోతే ఒప్పుకునేవారేమో?" అన్నాడు.

ఇదంతా ప్రక్కగదిలో నించి వింటున్న భారతికి శరీరం బరువెక్కిపోయింది. ఎదురుగా ఆశ్లేషనక్షత్రం రాక్షసిలావచ్చి తనపీక నులిమి వేస్తున్నట్లనిపించింది. కళ్లు చీకట్లు క్రమ్మాయి. కాళ్ళక్రింద నేలకదలిపోయినట్లయింది. తల తిరిగి నిలబడ్డ పాటున పడిపోయింది. ★




## హిందీ విద్యాబోధిని

తెలుగక్షరములు తెలిసిన ప్రతివారు ఈ గ్రంథసహాయంవల్ల ఒక నెలలోనే హిందీ భాషను నేర్చుకొనవచ్చును. ఉచ్చారణ, అర్థ వివరణములు తెలుగక్షరములతో యీయబడినవి. హిందీ నేర్చుకొనువారికి ఇది చాల సహాయకారి. వెల 1-4-0 తపాలాఖర్చు వేరు.

## ఆధునిక కామశాస్త్రము

స్త్రీ పురుషులకు సంబంధించిన రహస్య విషయములు, పాశ్చాత్యుల కామకళా గ్రంథములనుండి సేకరింపబడినవి ఇందు గలవు. వెల 2-0-0. తపాలఖర్చు 0-6-0.

ఈశ్వరి & కో,

పోష్టు బాక్సు, 139, మదరాసు-1